# యూనిఫామ్ పంపిణీ

తణుకు అర్బన్, జూలై 12, ప్రభాతవార్త

అమెరికాలో ఉంటున్న తెలుగువారు ఏర్పాటు చేసిన స్వచ్ఛంద సేవా సంస్థ స్పందన ఫౌండేషన్ ద్వారా ఉండ్రాజవరం మండలం తాడిపర్రు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో చదువుకుంటున్న వెలగ దుర్రు, తాడిపర్రు గ్రామాలకు చెందిన ప్రతిభగల పేద విద్యార్థులు 30 మందికి రెండు జతల యూనిఫామ్‌లు, ఇతరసామాగ్రి స్పందన ఫౌండేషన్ కార్యకర్త చేకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో అందజేశారు. స్పందన ద్వారా ఇంకా అనేక స్వచ్ఛంద కార్యక్రమాలను చేస్తున్నట్లు తెలిపారు.

# స్పందన ఫౌండేషన్ సేవలు అభినందనీయం: చేకూరి

ఉండ్రాజవరం, జూలై 11 (ఆన్‌లైన్)

అమెరికాలో ఉంటున్న తెలుగువారి కోసం ఏర్పాటు చేసిన స్వచ్ఛంద సేవా సంస్థ స్పందన ఫౌండేషన్ ద్వారా తాడిపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ప్రతిభ కలిగిన పేద విద్యార్థులు 30 మందికి ఒక్కొక్కరికి రెండు జతల యూనిఫాంలు, స్కూల్ బ్యాగ్‌లు, చెప్పులు, నోట్ పుస్తకాలు ఫౌండేషన్ కార్యకర్త చేకూరి సీతారామరాజు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందన ఫౌండేషన్ ద్వారా ప్రతిభ ప్రాజెక్ట్‌లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు సహాయం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్పందన ఫౌండేషన్ హైస్కూల్ అభివృద్ధి సంఘం కార్యదర్శి గార పాటి హరికిరణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్పందన ఫౌండేషన్ సేవలు అమోఘం

**ఉండ్రాజవరం, న్యూస్‌టుడే:** స్పందన ఫౌండేషన్ పేదలకు, విద్యాభివృద్ధికి చేస్తున్న సేవలు అమోఘమని ప్రముఖ దాత చేకూరి రామరాజు అన్నారు. శుక్రవారం తాడిపర్రు ఉన్నత పాఠశాలలో ప్రతిభగల పేద విద్యార్థులకు ఒక్కొక్కరికీ రెండు జతల స్కూలు యూనిఫాంలు, స్కూల్ బ్యాగ్, నోట్ పుస్తకాలు, గణితోపకరణ పరికరాలు ఫౌండేషన్ ద్వారా అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యకర్త చేకూరి సీతారామరాజు, ముదునూరి మురళీప్రసాదరాజు, ఇందుకూరి త్రినాధ రాజు, ముదునూరి ప్రదీప్‌వర్మ, ఉన్నత పాఠశాల అభివృద్ధి కమిటీ కార్యదర్శి గారపాటి హరికిరణ్, ధనిశెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.